గ్రామసభల్లో ఆందోళనలు

నిజామాబాద్	
మండలం	గ్రామం
బోధన్	బెల్లాల్
నవీపేట	మహంతం
	మోకన్‌పల్లి
భీమ్‌గల్	బాచన్‌పల్లి
	బడాభీమ్‌గల్
మోర్తాడ్	వడ్యాట్, దొన్కల్
కమ్మర్‌పల్లి	ఉప్లూర్
కోటగిరి	కోటగిరి
రుద్రూర్	సులేమాన్‌నగర్
డిచ్‌పల్లి	సుద్దపల్లి
	ఖిల్లా డిచ్‌పల్లి
	డిచ్‌పల్లి తండా
	సాంపల్లి
రెంజల్	కందకుర్తి
నిజామాబాద్	కొత్తపేట
కామారెడ్డి	
బాన్సువాడ	పోచారం
	హన్మాజీపేట్
నస్రుల్లాబాద్	నస్రుల్లాబాద్
	అంకోల్‌క్యాంప్
	దామరంచ
బీర్కూర్	భైరాపూర్
నాగిరెడ్డిపేట	నాగిరెడ్డిపేట
గాంధారి	మాతుసంగెం
	పర్మల్ల తండా
	చద్మల్
లింగంపేట్	శెట్పల్లిసంగారెడ్డి
	శెట్పల్లి
	పర్మళ్ల
పెద్దకొడప్‌గల్	బుర్గుపల్లి
	చిన్నదేవిసింగ్‌తండా
	పోచారం
	తక్కడ్‌పల్లి
ఎల్లారెడ్డి	రుద్రారం
బీబీపేట్	తుజాల్‌పూర్
బిచ్కుంద	గోపాన్‌పల్లి
సంగారెడ్డి	
నారాయణఖేడ్	సత్యగామ, తుర్కపల్లి
కంగ్టి	బోర్గి, దామరగిద్ధ(పీఎం)
మనూరు	తుమ్నూరు
కల్హేర్	ఇంబిరానగర్
నాగల్‌గిద్ద	కారంముంగి,
	రేఖాతాండ, మోర్గి
కంది	కవలంపేట, కలివేముల,
సంగారెడ్డి	ఫసల్‌వాదిలో
సదాశివపేట	వెల్టూరు
పటాన్‌చెరు	పాశమైలారం, ఇంద్రేశం,
	క్యాసారం
గుమ్మడిదల	కానుకుంట, నల్లవల్లి,
	మంబాపూర్
కోహీర్	దిగ్వాల్
ఝరాసంగం	ఎల్గోయి, పాట్టిపల్లి
న్యాల్‌కల్	గంగ్వార్
మెదక్	
కౌడిపల్లి	తిమ్మాపూర్
శివ్వంపేట	పాంబండ
కొల్చారం	కొంగోడ్,
	నాయిని జలాల్‌పూర్
నిజాంపేట	నస్కల్
నర్సాపూర్	బ్రహ్మణపల్లి
శివ్వంపేట	పిల్లుట్ల
టేక్మాల్	పాల్వంచ
సిద్దిపేట	
గజ్వేల్	బయ్యారం
మహబూబ్‌నగర్	
మూసాపేట	పాల్కంపల్లి,
	కొమ్మిరెడ్డిపల్లి,
	తున్కినీపూర్..
అడ్డాకుల	బలీదుపల్లి
జడ్చర్ల	జడ్చర్ల మున్సిపాలిటీ
నవాబ్‌పేట	కారూర్, తీగలపల్లి
మిడ్జిల్	వాడ్యాల్,
	పాలమూరు రూరల్,
	ఓబులాయపల్లి
మహ్మదాబాద్	గాధిర్యాలా,
	దేశాయిపల్లి, ధర్మపూర్
నాగర్‌కర్నూల్	
కల్వకుర్తి	ఊర్కొండ, మాదారం,
	రాంరెడ్డిపల్లి
కొల్లాపూర్	యన్మన్‌బెట్ల, సింగోటం,
	కుడికిళ్ల, ఎల్లూరు
తాడూరు	పాపగల్, సిర్సవాడ,
	ఏటిధర్‌పల్లి
జోగుళాంబ గద్వాల	
అయిజ	ఉత్తనూరు
నారాయణపేట	
నర్వ	కల్వాల, కొత్తపల్లి
ధన్వాడ	రామకిష్టాయపల్లి
వనపర్తి	
పెబ్బేరు	వెంకటాపూరం
వీపనగండ్ల	వల్లభాపురం,
	తూంకుంట, గోవర్ధనగిరి

కరీంనగర్	
గన్నేరువరం	గన్నేరువరం
జగిత్యాల	
ఇబ్రహీంపట్నం	వర్షకొండ
జగిత్యాల అర్బన్	ధరూర్
జగిత్యాలరూరల్	మోరపల్లి
కొడిమ్యాల	కొడిమ్యాల
పెద్దపల్లి	
ఓదెల	హరిపురం
కమాన్‌పూర్	గుండారం
	రొంపికుంట
ఖమ్మం	
రఘునాథపాలెం	రఘునాథపాలెం
ముదిగొండ	వనంవారి కిష్టాపురం
చింతకాని	నాగిలిగొండ
చింతకాని	లచ్చగూడెం
ఖమ్మం రూరల్	ఎం.వెంకటాయపాలెం
కూసుమంచి	కూసుమంచి
తిరుమలాయపాలెం	జల్లేపల్లి
పెనుబల్లి	రామచంద్రబంజర
వేంసూరు	కందుకూరు
కొణిజర్ల	గుండ్రాతిమడుగు
కారేపల్లి	కోమట్లగూడెం
భద్రాద్రి	
అశ్వారావుపేట	ఆసుపాక
చండ్రుగొండ	బెండాలపాడు
దమ్మపేట	లింగాలపల్లి
అన్నపురెడ్డిపల్లి	మర్రిగూడెం
చర్ల	లింగాపురం
టేకులపల్లి	బేతంపూడి
చుంచుపల్లి	ప్రశాంతినగర్
జూలూరుపాడు	అన్నారుపాడు
లక్ష్మీదేవిపల్లి	శ్రీనగర్
పాల్వంచ	గట్టాయిగూడెం
కొత్తగూడెం	కొత్తగూడెం
అశ్వాపురం	మల్లెలమడుగు
బూర్గంపహాడ్	ఇరవెండి
పినపాక	దుగినేపల్లి
నల్లగొండ	
గుడిపల్లి	మండల కేంద్రం
నిడమనూరు	మండల కేంద్రం
త్రిపురారం	డొంకతండ
నల్లగొండ	అప్పాజీపేట,
	ఖాజీరామారం
కట్టంగూరు	మునుకుంట్ల
చిట్యాల	ఆరేగూడెం
మిర్యాలగూడ	తక్కెళ్లపాడు
శాలిగౌరారం	పెర్కకొండారం
ఘట్టుప్పల్	తేరట్‌పల్లి
మర్రిగూడెం	తమ్మడపల్లి
యాదాద్రి భువనగిరి	
భువనగిరి	అనంతారం
బీబీనగర్	నెమరగొమ్ము
వలిగొండ	గోపరాజుపల్లి
ఆత్మకూర్(ఎం)	కూరెళ్ల
యాదగిరిగుట్ట	తాళ్లగూడెం
గుండాల	తుర్కలశాపురం
అడ్డగూడూరు	డి.రేపాక
మోటకొండూరు	కాటపల్లి
సూర్యాపేట	
నాగారం	ఫణిగిరి,
కోదాడ	దోరకుంట
ఆత్మకూర్.ఎస్	శెట్టిపాలెం, మక్తకొత్తగూడెం
సూర్యాపేట	రత్నపురం
పెన్‌పహాడ్	రత్నపురం, మాచారం
అర్వపల్లి	బొల్లంపల్లి
హుజూర్‌నగర్	లింగగిరి
తుంగతుర్తి	సూర్యాతండా, గొట్టిపర్తి
పాలకవీడు	శూన్యపహాడ్
సూర్యాపేట	పట్టణం23వ వార్డు
మద్దిరాల	గోరంట్ల
చింతలపాలెం	నక్కగూడెం,
చింతలపాలెం మండల కేంద్రం	
జనగామ	
కొడకండ్ల	మొండ్రాయి
బచ్చన్నపేట	బచ్చన్నపేట
జఫర్‌గఢ్	తిమ్మంపేట, సూరారం
జనగామ	వడ్లకొండ, సిద్దెంకి
పాలకుర్తి	దర్దేపల్లి
మహబూబాబాద్	
పెద్దవంగర	గంట్లకుంట, చిట్యాల
నర్సింహులపేట	పెద్దనాగారం,
	పడమటిగూడెం
తొర్రూరు	నాంచారిమడూరు
పెద్దవంగర	గంట్లకుంట, చిట్యాల
ములుగు	
ములుగు	జాకారం, మల్లంపల్లి
హనుమకొండ	
నడికూడ	వరికోలు
భీమదేవరపల్లి	కొత్తపల్లి, ములుకనూరు
వరంగల్	
నల్లబెల్లి	నల్లబెల్లి
జయశంకర్ భూపాలపల్లి	
మల్హార్	కొండంపేట
చిట్యాల	కైలాపూర్, జడలపేట

రంగారెడ్డి	
యాచారం	ధర్మన్నగూడ
ఆమనగల్లు	ఆమనగల్లు
పెద్దఅంబర్‌పేట	గౌరెల్లి
ఇబ్రహీంపట్నం	కర్ణంగూడ
మొయినాబాద్	సురంగల్
కడ్తాల్	కడ్తాల్
వికారాబాద్	
బంట్వారం	కరీంపూర్
కులకచర్ల	ముజాహిద్‌పూర్
ఆదిలాబాద్	
మున్సిపాలిటీ	దస్నాపూర్
ఉట్నూర్	శ్యాంపూర్
తలమడుగు	సుంకిడి
ఇంద్రవెల్లి	ఇంద్రవెల్లి
తాంసి	వడ్డాది
మంచిర్యాల	
జన్నారం	కామన్‌పల్లి,
	నాయకపుగూడా,
	పోనకల్
నెన్నెల	నెన్నెల
మంచిర్యాల	రాజీవ్‌నగర్ 1వ వార్డు
	ఎన్టీఆర్ నగర్ 7వ వార్డు
భీమారం	భీమారం
హాజీపూర్	నర్సింగాపూర్
కాసిపేట	దేవాపూర్/ముత్యంపల్లి
దండేపల్లి	కన్నేపల్లి
తాండూర్	అచలాపూర్
చెన్నూర్	కొమ్మెర
ఆసిఫాబాద్	
చింతలమానేపల్లి	గంగాపూర్
కౌటాల	మొగడ ధగడ
నిర్మల్	
దిలావర్‌పూర్	బన్పపెల్లి
మామడ	న్యూలింగంపెల్లి
నిర్మల్	అక్కాపూర్

జనగామ జిల్లా లింగాలఘనపురం జీపీలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా

దేశ్‌ముఖ్ వంశస్థురాలికి ఇల్లు రద్దు

స్వయంగా విచారణ జరిపిన కలెక్టర్

లింగాలఘనపురం, జనవరి 22: జనగామ జిల్లా లింగాలఘనపురంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో దేశ్ ముఖ్ వంశస్థురాలి ఇల్లు రద్దయ్యింది. దేశ్ ముఖ్ వంశస్తురాలు సింధును ఇందిరమ్మ ఇల్లుకు అర్హురాలిగా ప్రకటించిన వైనంపై బుధవారం 'నమస్తే తెలంగాణ' మెయిన్‌లో ప్రచురితం కావడంతో కలెక్టర్ రిజ్వాన్‌బాషా స్పందించారు. బుధవారం గ్రామాన్ని సందర్శించి దేశ్‌ముఖ్ సింధు ఇంటికి సిబ్బందిని పంపి ఆమె ఇంటి ఫొటోలను తెప్పించుకున్నారు. ఆమెకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రద్దుచేశారు. అదే సమయంలో 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన అర్హురాలైన ఓడపెల్లి రజితను పిలిపించి ఆమె దరఖాస్తును పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. లింగాలఘనపురంలో అర్హురాలిగా ప్రకటించిన 140 మంది లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆర్డీవో గోపీరాంను ఆదేశించారు.

మంత్రి ఉత్తమ్‌కు 'ముంపు'సెగ

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామసభలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి 'ముంపు' సెగ తాకింది. తమ గ్రామాన్ని ముంపు గ్రామంలో తీసుకోవాలని మహిళలు పట్టుబట్టారు. మహిళలు ఒక్కసారిగా నిరసనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. మంత్రి ఉత్తమ్ ఒకింత అసహనానికి గురై తక్షణమే తేరుకొని మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. మహిళలు వినకపోవడంతో చొప్పదండి ఎస్ఐ అనూష మహిళలకు వద్దకు వెళ్లి వారించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ మహిళల వద్దకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం చేశారు. మహిళల ఆందోళనలతో నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా పరిగణిస్తామని హామీ ఇచ్చారు.

మా దళితులకు లేదా భరోసా?

'ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో మాకు చోటు లేదా? మాలో అందరం సంపన్నులమైపోయినమా?' అని దళితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపకుంట సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో దళిత సామాజిక వర్గానికి చెందిన వారి ఒక్క పేరు కూడ లేకపోవడంపై మండిపడ్డారు.

అర్హులకు రేషన్‌కార్డులు రాలేదని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

సంగ్రామ సభలు

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ నాయకులే అధికారులకు ఎదురుతిరిగారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు నిరసన సెగ తగిలింది. తమ గ్రామాన్ని ముంపు కింద ప్రకటించాలని నారాయణపూర్ ప్రాజెక్టు ముంపు బాధితులు డిమాండ్ చేశారు. తమ గ్రామాల్లో బస్సులు ఆపడం లేదని నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి దమోదర రాజ నర్సింహను పలువురు మహిళలు నిలదీశారు. అన్ని అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని అన్ని చోట్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు ఇప్పుడు కాంగ్రెస్‌పై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ఆవేదన, ఆగ్రహాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించింది. జాబితాలను మళ్లీ సర్వే చేసి తయారు చేయాలన్న డిమాండ్ సర్వత్రా వినిపించింది. నిరసనలు, నిలదీతలు, ఆందోళనలతో అధికారులు తలలుపట్టుకున్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక చాలాచోట్ల మధ్యలోనే సభలను నిలిపివేసి వెనుదిరిగారు. మంగళవారం నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అన్నిచోట్లా ప్రభుత్వం మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలను చెదరగొట్టే ప్రయత్నం చేసింది. సూర్యాపేట, జనగామ వంటి జిల్లాల్లో కాంగ్రెస్ నాయకుల అతి ప్రవర్తనతో ప్రజలు విధిలేని పరిస్థితుల్లో అధికారులపై తమ నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది.

కోపంతో చిందులుతొక్కిన దొంతి

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సభలో రుణమాఫీపై ప్రశ్నించిన రైతుపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిందులుతొక్కారు. అధికారులు జాబితా చదివి వినిపించగా తమ పేరు ఎందుకు లేదని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు, భూస్వాములు, ఉద్యోగులను అర్హులుగా ప్రకటించారని మహిళలు మండిపడుతూ ఎమ్మెల్యేతోపాటు అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో రైతు బంధుతోపాటు రుణమాఫీ చేయకపోవడంపై స్థానిక మాజీ సర్పంచ్ నానెబోయిన రాజారాం ప్రశ్నిస్తుండగా ఎమ్మెల్యే కోపంతో ఊగిపోతూ వేదికపై నుంచి లేచి ప్రజల్లోకి చొచ్చుకువచ్చి వార్నింగ్ ఇచ్చారు. 'సమస్యలు ఉంటే రోడ్డుపై రాస్తారోకోలు, ధర్నాలు చేసుకోండి.. ఇది మా కాంగ్రెస్ గ్రామసభ' అంటూ ఆగ్రహానికి లోనుకావడంతో ఎమ్మెల్యే తీరుపై స్థానికులు విస్మయం వ్యక్తంచేశారు.

మాకేం తెల్వదు.. మంత్రి వద్దే ఫైనల్ : ఎంపీవో

ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం వడ్డాడిలో జాబితా ఎవరు తయారు చేశారని గ్రామస్తులు నిలదీశారు. దీంతో 'మాకేం తెల్వదు. లిస్టు తయారు చేసి జిల్లా అధికారులకు ఇస్తం. వారు ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు ఇస్తే అక్కడే తయారవుతుంది. అక్కడి నుంచి వచ్చిన లిస్టుని గ్రామసభల్లో చదువుతున్నాం' అని సభలో ఎంపీవో లింగయ్య తెలుపడంతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. మరి ఇంకేందుకు గ్రామ సభలు పెడుతున్నారని నిలదీశారు.

నిరుపేదపై కాంగ్రెస్ నేత దాడి

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం కోమట్లగూడెంలో జాబితాలో తన పేరు ఎందుకు లేదని ఓ నిరుపేద ప్రశ్నించాడు. కాంగ్రెస్ నాయకులు తమ వారి పేర్లనే జాబితాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తంచేశాడు. దీంతో వేదికపై కూర్చున్న అధికార పార్టీ నేత ఒకరు ఆ నిరుపేదపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మాటామాటా పెరిగి సదరు నిరుపేద ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకుడి చెంప ఛెళ్లుమనిపించాడు. అవమానంగా భావించిన అధికార పార్టీ నేత అధికారుల సమక్షంలోనే ఆ నిరుపేదపై తిరిగి దాడి చేశాడు.

గ్రామసభ టెంట్ కూల్చివేత

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు (సిద్దిక్‌నగర్)లో అధికారులు జాబితా చదువుతుండగా అందరూ అనర్హులేనని,అందులో అర్హులెవరూ లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ ప్రాతిపదికన జాబితా తయారు చేశారని నిలదీశారు. అధికారుల దురుసు ప్రవర్తనతో ఆగ్రహానికి లోనైన గ్రామస్తులు సభ టెంట్లను కూల్చివేశారు. అశ్వారావుపేట మండలం ఆసుపాకలో అధికారులను మహిళలు చుట్టుముట్టారు. 'మేము అర్హులం కాదా? అనర్హులను ఎలా ఎంపిక చేశారు?' అంటూ నిలదీశారు.

అన్ని పార్టీల ఆందోళన

నేలకొండపల్లి మండలం బోదులబండలో జాబితాపై కాంగ్రెస్ సహా అన్ని పార్టీల నాయకులు అభ్యంతరం చెప్పారు. అర్హుల పేర్లు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. అనర్హులను, ఉద్యోగులను, భూములున్న వాళ్లను ఎలా ఎంపిక చేస్తారని నిలదీశారు. భవనాలు, పొలాలు, ఆస్తులు ఉన్న వాళ్లనే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేశారని ఆందోళనకు దిగారు.

సెల్ టవర్ ఎక్కి నిరసన

తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చింతకాని మండలం నాగులవంచలో పారిశుధ్య కార్మికుడు పామర్తి శ్రీను సెల్‌టవర్ ఎక్కి నిరసనకు దిగాడు. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వంలో తన భార్య పేరు మీద ఓ దళారి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించుకొని బిల్లులు స్వాహా చేశాడని ఆరోపించాడు. తనకు న్యాయం చేయాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని, సాక్షాత్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, కలెక్టర్‌కు విన్నవించినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

జీపీలో అధికారుల నిర్బంధం

కూసుమంచి మండలం పోచారంలో జాబితా మొత్తం మార్చాలని వాగ్వాదానికి దిగుతూ అధికారులను పంచాయతీ భవనంలో నిర్బంధించారు. కార్యాలయ కిటికీల అద్దాలను రాళ్లు విసిరి పగులగొట్టారు.

దండం పెడుతా.. గ్యాస్ పైసలు వేయండి

'గ్యాస్ సబ్సిడీ పైసల కోసం చానాసార్లు దరఖాస్తు చేసుకున్న.. అయినా పైసలు పడ్తలేవు.. మీరైనా సమస్య పరిష్కరించండి' అంటూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్‌కు చెందిన వృద్ధురాలు దేవునూరి అచ్చవ్వ గ్రామసభలో అధికారులకు దండంపెట్టి వేడుకున్నది.

జీపీలో అధికారుల నిర్బంధం

- సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారంలో అర్హులకు రేషన్‌కార్డులు రాలేదని ఎంపీడీవో ప్రవీణ్‌ను ప్రజలు నిలదీశారు.

నర్సాయపల్లిలో రసాభాస

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లిలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మొదలైన గ్రామసభ రసాభాసగా మారింది. అధికారులు జాబితా వినిపించిన అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రొటోకాల్ వివాదం తలెత్తింది. చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి మాట్లాడిన తర్వాత మైక్‌ను జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. కొమ్మూరి మైక్ తీసుకొని మాట్లాడుతుండగా బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. ప్రొటోకాల్ లేకుండా కొమ్మూరికి ఎలా మైక్ ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరు పార్టీల నాయకుల మధ్య తోపులాట జరిగింది. వారిని చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు, చేర్యాల ఎస్సై నీరేశ్, కొమురవెల్లి ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మంతెన బాల్‌రెడ్డి ఒకరిపై ఒకరు భౌతిక దాడికి దిగారు. ఈ దాడిలో బీఆర్ఎస్ నాయకుడు మంతెన బాల్‌రెడ్డి అంగీ చినిగిపోవడంతో పాటు గాయాలయ్యాయి.

- ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధి 35 వార్డు కైలాస్‌నగర్‌లో నిర్వహించిన వార్డు సభకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరుకాగా పేదలు తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, ఇండ్లు ఇప్పించాలని చేతులు జోడించి వేడుకున్నారు.
- మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన వార్డు సభల్లో వేదికపై ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పక్కనే కాంగ్రెస్ నాయకులు కూర్చోవడం విమర్శలకు దారితీసింది.

లబ్ధిదారుల జాబితా చదవకండి

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హుల పేర్లు లేవని అధికారులను ప్రజలు నిలదీయంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం మైకు తీసుకొని మాట్లాడారు.'సభలు జరుగుతున్న ప్రతి చోటా ప్రజలు వచ్చి తమకు అర్హత ఉన్నా లబ్ధిచేకూరడం లేదని ఆందోళనలకు దిగుతుండడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నందున అసలు ఎంపిక చేసిన పేర్లు చెప్పకండి.. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి ఎదురవుతుంది.. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది' అని ప్రజల ముందే అధికారులకు సూచించారు.

- మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో అధికార పార్టీ నాయకులే రెండు వర్గాలుగా విడిపోయి గొడవపడ్డారు. గందరగోళ పరిస్థితుల మధ్య గ్రామసభ వాయిదా పడింది.
- తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామసభలో ఎమ్మెల్యే వైఖరిపై ఓ కాంగ్రెస్ నాయకుడు అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపిక సరిగా లేదని మండిపడ్డారు. సభనుంచి ఆయనను బయటికి పంపేందుకు పోలీసులు ప్రయత్నించినా ఎదురు తిరిగారు.

ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం వడ్డాడిలో గ్రామసభను బహిష్కరించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

- తమ గ్రామాల్లో బస్సులు ఆపడం లేదని పలువురు మహిళలు నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన ఇన్‌చార్జి మంత్రి దమోదర రాజనర్సింహను నిలదీశారు.

ఎమ్మెల్యే అడ్డగింత

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారానికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని గ్రామస్తులు అడ్డుకున్నారు. చేసేదేం లేక ఎమ్మెల్యే తిరిగి వెళ్లిపోయారు.

ఎంపీడీవోను నిలదీసిన మహిళలు

'ఉన్నవారికే ఇండ్లిస్తరా? గరీబోళ్లను పట్టించుకోరా?' అంటూ మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్‌లో ఎంపీడీవో శశికళను అర్హుల జాబితాలో పేర్లు రాని మహిళలు నిలదీశారు. లిస్టులో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సూచించడంతో ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని మండిపడ్డారు. దీంతో సభను అధికారులు అర్ధాంతరంగా ముగించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కామన్‌పెల్లికి చెందిన నాయకపుగూడ కాలనీ వాసులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేశారు.

- సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారంలో అర్హులకు రేషన్‌కార్డులు రాలేదని ఎంపీడీవో ప్రవీణ్‌ను ప్రజలు నిలదీశారు.
- చెన్నూర్ మండలం కొమ్మెరలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, సభను రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులే డిమాండ్ చేశారు.
- నిర్మల్ మండలం అక్కాపూర్ జాబితాలను చింపివేయాలని గ్రామస్తులు నిరసన తెలిపారు.
- నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం బాచన్‌పల్లిలో ఓ రైతు తనకు రైతు రుణమాఫీ కాలేదని, ముందు దాని సంగతి చూడాలని పట్టుబట్టాడు. బోధన్ మండలం బెల్లాల్‌లో పుట్టి పెరిగిన తమ పేర్లు కాకుండా బయట నుంచి బతికేందుకు వచ్చిన వారి పేర్లు వచ్చాయని మండిపడ్డారు. రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో స్థానికుల ఆందోళనతో గ్రామసభ మూడు గంటలకు పైగా నిలిచి పోయింది. వలస వచ్చిన వారికి రేషన్ కార్డులు ఇవ్వడమేమిటని నిలదీశారు. 96 మంది పేర్లు వస్తే అందులో 76 మంది వలస వచ్చిన వారేనని తెలిపారు.
- మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంటలో సాగు భూములను సాగు యోగ్యం కానివని సభలో అధికారులు చదివి వినిపించడంతో రైతులు తీవ్రంగా మండిపడ్డారు.

అర్జీదారుల నుంచి 500 చొప్పున వసూలు

జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లిలో ఇందిరమ్మ ఇంటి కోసం రూ.500 చొప్పున వసూలు చేశారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే సందర్భంగా అర్జీదారుల నుంచి కారోబార్ శ్రావణ్‌కుమార్, కార్యదర్శి రాజిరెడ్డి రూ.500 చొప్పున వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మండల ప్రత్యేకాధికారి బోనగిరి నరేష్ చేరుకొని విచారణ చేపట్టగా కారోబార్‌కు, సఫాయిలకు డబ్బులు ఇచ్చామని అర్జీదారులు వివరించారు. ఈ మేరకు ఉన్నదిధికారులకు నివేదించగా కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ, కారోబార్‌ను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

గ్రామసభల్లో ప్రొటోకాల్ రగడ

గ్రామసభల్లో చాలాచోట్ల ప్రొటోకాల్ రగడ నెలకొన్నది. జోగుళాంబ గద్వాల జిల్లా పెంచికలపాడులో బ్యానర్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఫొటో ఉండడంపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారే గొడవ పెట్టుకున్నారు.హనుమకొండ జిల్లా నడికూడ మండం వరికోల్ సభలో పోస్టర్‌పై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫొటో లేకపోవడంతో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో బ్యానర్‌పై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫొటో లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ మండలం వడ్లకొండలో అనర్హులతో జాబితా రూపొందించారని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుడు కొలనుపాక నరేశ్‌పై కాంగ్రెస్ నాయకుడు